**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 20 ఏప్రిల్, 2020.**

**పోలీసుల దౌర్జన్యం అమానుషం**

**సత్తెనపల్లిలో లాఠీ దెబ్బలతో మరణం**

ఈరోజు సత్తెనపల్లిలో షేక్ గౌస్ మహ్మద్ పోలీసు లాఠీతో కొట్టగా మరణించారు. షేక్ గౌస్ మహ్మద్ బిల్డింగ్ సెంట్రింగ్ వర్కర్, 30 సంవత్సరాలు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈరోజు ఉదయం 8.30 గంటలకు కూరగాయలు కొనుక్కొని ఇంటికెళ్తున్న తరుణంలో పోలీసు లాక్‌డౌన్ అమలులో భాగంగా లాఠీతో కొట్టారు. గౌస్ స్పాట్‌లో చనిపోయాడు. ప్రజలు టౌన్ పోలీసు స్టేషన్ ముట్టడి చేశారు. సత్తెనపల్లి గ్రీన్ జోన్‌లో వున్నది. ఒక్కటి కూడా కరోనా పాజిటీవ్ కేసు లేదు. అయినా పోలీసుల ఆగడాలు పెచ్చుమీరాయి. పోలీసుల దుష్చర్యలను సిపిఐ(యం) ఏకోన్ముఖంగా ఖండిస్తున్నది. న్యాయ విచారణ చేయాలి. నేరస్తులను శిక్షించాలి. వెంటనే ఎక్స్‌గ్రేషియో రూ.50 లక్షలు ప్రకటించాలి.

అలాగే సత్తెనపల్లి నియోజకవర్గం కట్టువానిపాలెంలో వలస కూలీ మహేశ్వరి చనిపోయింది. ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, భౌతికకాయాన్ని స్వగ్రామం చేర్చేందుకు కన్వీనియన్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కరోనా విపత్కర పరిస్తితుల్లో వలస కూలీల జీవనం దారుణంగా ఉంది. రాజకీయపక్షాలు పదే పదే హెచ్చరిస్తున్నా ప్రభుత్వ వైఖరిలో మార్పులేదు. మృతి చెందిన మహేశ్వరి స్వగ్రామం కర్నూల్ జిల్లా మొలగవల్లి గ్రామం. ఇంతకుముందు నాలుగు రోజుల ముందు బోయ రంగడు వలస కూలీ కర్నూలు జిల్లా వాసి చనిపోయారు.

ఇప్పటికైనా ప్రభుత్వాలు అతిథులుగా గుర్తించి వలస కూలీలను ఆదుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(పి. మధు)**

రాష్ట్ర కార్యదర్శి